చేసేదిలేక బిక్క చచ్చిపోయిన సుబ్బయ్య కొట్టులోపలికి వెళ్ళే ఖైదీలా మళ్ళీ గదిలో ప్రవేశించాడు.

పది పదిహేనునిమిషాలు గడచిపోయాయి. కరణంగారి కోసం వెళ్ళిన రంగయ్య యింకా తిరిగి రాలేదు. ఆలస్యం జరుగుతున్న కొద్దీ తప్పించుకుని పారిపోవడం సాధ్యమేనన్న సుబ్బయ్య ఆశ సన్నగిల్లి పోతోంది.

ఐనా మళ్ళీ యింకొకసారి చిట్టచివరిప్రయత్నం ఒకటి చేయదలచు కున్నాడు సుబ్బయ్య.

జాగ్రత్తగా పథకం వేశాడు.

హాలు కటువైపున మిద్దెపైకి మెట్లున్న గది, దానికి కుడివైపున వంట గదీ వున్నాయి. వంటగదిలోనుంచీ పెరట్లోకి వెళ్ళగలిగితే ఆ తరువాత చుట్టుగోడను దాటడం ఒక లెక్కలోని పని గాదు. ఆ గోడ గనుక దాటు కుంటే కన్ను పొడుచుకున్నా కానరాని కటిక చీట్లో తనని పసికట్టడం రంగయ్య తరం గాదు.

సుబ్బయ్య హాలు దాటుకున్నాడు. వంట గదిలోకి తొంగి చూచాడు. ఆ గది గదంతా చీకటి గుయ్యారంలా వుంది. అలా వుండడం గూడా ఒకం దుకు మంచిదే! పలాయన మంత్రానికి పలుకుదోడు నేస్తం గదా చీకటి!

వంట గదిలో గోడ వెంబడీ పిల్లిలా ముందుకు నడవ సాగాడు సుబ్బయ్య.

ఇంక నాలుగడుగుల్లో సుబ్బయ్యచేతికి తలుపు తగిలివుండేదే! కానీ యింతలో అతడిపాదం గదిలో పడుకున్న ముసలావిడకు తగిలి, "ఒసే అమ్మీ! కుక్కొచ్చినట్టుంది....లే, లే....ఏదీ అగ్గిపెట్టె...." అంటూ ఆవిడ కంగారుగా లేచి కూచోవడంతో సుబ్బయ్య గుండె ఠారున నిలిచిపోయినంత పనైంది. అతడొక్క దూకుతో ప్రక్కగదిలో పడ్డాడు. అక్కడి నుంచీ గాలిలా వెళ్ళి తన యథాస్థానంలో మంచంపైన కూలబడి పోయాడు.

అతడు మంచంపైన పడుకోగానే సింహద్వారం తెరచుకుంది.

కోరలువూడిన నాగుపాములా బుసలు కొడుతూ రంగయ్య తనసహచరులకు సైగచేసుకుని తిరిగి చూడకుండా స్వగ్రామానికి దారి తీశాడు.

"బాబ్బాబూ! తమకు పదివేలు దండాలు. మీ మేలు నేనీ జన్మలో మరిచిపోను" అంటూ చేతులు జోడించాడు సుబ్బయ్య.

"వీడెవడో జీడి బంకలాంటి మనిషిలా వున్నాడు. చూచిచూచీ నువ్వు వీడికి సరైన శాస్తి చేసావల్లేవుంది! వెధవ. ఏడ్చి చావనీ" అన్నాడా పెద్ద మనిషి.

"అయ్యయ్యో, మీరూ అలాగే సెలవిస్తున్నారేమిటి బాబూ! భగవంతుడి సాక్షిగా చెబుతున్నాను. డబ్బు బోయినమాట నిజం. నేనే పాపమూ ఎరుగను" అన్నాడు సుబ్బయ్య.

పెద్ద మనిషి తేలికగా నవ్వేశాడు. "ఇదిగో అబ్బాయ్! అతగాడికి 'బెబ్బెబ్బే' అన్నట్టుగా నువ్వు నాకూ 'బెబ్బెబ్బే' అంటున్నావు, వద్దు. నేనావులిస్తే ప్రేగులు లెక్కపెట్టేవాణ్ణి. ఇంతకూ నువ్వు చేసినది తప్పని నేను చెప్పడంలేదు, లోకంలో అలాటి యివ్వని మొండివాళ్లన్నంతవరకూ నీలాంటి విడువని చండిగాళ్లుగూడా వుండి తీరవలసిందే! పోనీలే, యిప్పుడీ సోదె నాకెందుకు? నేను నీకు మేలుచేసినట్లు నువ్వే ఒప్పుకున్నావు. ఎప్పటికప్పుడు ఉపకారానికి ప్రత్యుపకారం చేయడం మంచిది! పెద్దలు ఋణం వుంచుకోగూడదన్నారు. తరువాత నీ యిష్టం. మేలుచేయడం మన వంతు. ఆ మేలును ఎదుటివాడు మనసులో వుంచుకున్నాడా, మంచిదే! ఉంచుకోలేదా, పోనీ—ఎవడి పాపాన వాడే పోతాడు!"

సుబ్బయ్య కాసేపు నిర్విణ్ణుడై పోయాడు. ఆ పిమ్మట మెల్లగా తేరుకుని చిల్లర ఖర్చులకని చొక్కా పై జేబులో వుంచుకున్న ఒక్కగానొక్క రెండు రూపాయల నోటును తీసి ఆ పెద్ద మనిషికి సమర్పించుకుంటూ "తమ దయ! కొండంత దేవుడికి కొండంత పత్రి దొరుకుతుందా బాబూ! నాకు సెలవిప్పించండి" అన్నాడు. *

An incomplete story. A man who is about to be mulcted by another is saved for the moment by an unknown